క్లుప్తంగా

నేడు కంటి వైద్యశిబిరం

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో నేడు (గురువారం) వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సీ విజన్ లేజర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే వైద్యపరీక్షలకు పెన్షనర్లు తమ హెల్త్‌కార్డులతో వచ్చి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

చివ్వెంల : మండల కేంద్రానికి చెందిన శీగ వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబానికి జైగౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమరగాని అబ్బులుగౌడ్ బుధవారం రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మిర్యాల గోవిందరెడ్డి, శీగ వెంకన్న, నర్సయ్య, రాములు, పెద్ద యల్లయ్య, నాగరాజు, వెంకన్న, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన చీటూరి పాపమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆమె ఇద్దరు పిల్లలకు జైభీమ్ యువజన సంఘం సభ్యులు బుధవారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు చెవిటి జాషువా, ప్రధాన కార్యదర్శి ఎర్ర నరేష్, బోనాసి హరీష్, ఎర్ర సుధాకర్, సంఘం సభ్యులు చిటూరు ప్రవీణ్, చెవిటి రమేష్, సాజన్‌కుమార్, ప్రశాంత్, యాకస్వామి పాల్గొన్నారు.

ప్రధాని మోదీకి కృతజ్ఞతలు


మాట్లాడుతున్న కోనేటి వెంకన్న

అర్వపల్లి : వికలాంగుల హక్కుల చట్టం -2016, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశ పెట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఆలిండియా పుట్టు వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోనేటి వెంకన్న బుధవారం ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వానికి తమ సంఘం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వికలాంగుల హక్కుల చట్టంతో దివ్యాంగులకు తగు న్యాయం జరుగుతుందని, అలాగే మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడం చరిత్రలో మరువలేని విషయమన్నారు. సమావేశంలో సంఘం జాజిరెడ్డిగూడెం, నాగారం మండలాల నాయకులు కొమారి వెంకన్న, గుంటకండ్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇళ్ల పట్టాల పంపిణీ

అర్వపల్లి : మండలంలోని 250మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకంలో భాగంగా ఇళ్లు మంజూరైనట్లు ఎంపీడీఓ కతురోజు ఉమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారికి గురువారం మధ్యాహ్నం 12గంటలకు అర్వపల్లిలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ చేతుల మీదుగా ఇళ్ల మంజూరు పట్టాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

సత్తిరెడ్డి మృతికి నివాళి

నాగారం : మండల కేంద్రానికి చెందిన మోదుగు సత్తిరెడ్డి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గుంటకండ్ల రామచంద్రారెడ్డి మృతుడి భౌతిక కాయాన్ని సందర్శించి, మృతదేహంపై పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, కుంభం కర్ణాకర్, చిప్పలపల్లి సోమయ్య, కూరం వెంకన్న, కేశగాని అంజయ్య, ఎల్క సైదులు తదితరులు ఉన్నారు.

పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ : పోస్టల్ శాఖ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ గౌరీ సురేష్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పోస్టల్ శాఖ ప్రవేశ పెట్టిన పథకాలపై ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోస్టాఫీస్ ఖాతాలు, బీమా పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శర్మ, పోస్ట్ మాస్టర్ ఉమాశంకర్, ఆంజనేయులు, బండపల్లి లింగయ్య, చంద్రయ్య, లక్ష్మణ్, వెంకన్న, చైతన్య, అశోక్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

నాగారం : మండలానికి నేడు (గురువారం) ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రానున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం కింద మంజూరైన ఇళ్ల పట్టాల పంపిణీలో ఆయన పాల్గొననున్నట్లు తెలిపారు.

ప్రయాణం.. నరకప్రాయం

- అధ్వానంగా ఆత్మకూరు – దుబ్బగూడెం ఎక్స్‌రోడ్డు రహదారి
- అడుగడుగునా గుంతలతో ప్రయాణికులు, వాహనదారుల అవస్థలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



ఆత్మకూరు నుంచి దుబ్బగూడెం ఎక్స్‌రోడ్డు వరకు వెళ్లే రోడ్డుపై ఏర్పడిన గుంతలు

ఆత్మకూరు (ఎస్) : అడుగడుగునా గుంతల రోడ్లతో ఆ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు పదేళ్లుగా అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్డులో ప్రయాణించాలంటే ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని వెళ్లాల్సివస్తుందని పలువురు వాపోతున్నారు. ఇది ఆత్మకూరు మండల కేంద్రం నుంచి దుబ్బగూడెం ఎక్స్‌రోడ్డు వరకు వెళ్లే రహదారి పరిస్థితి. ఈ రహదారిపై ప్రయాణమంటేనే ప్రజలు విసుగుచెందుతున్నారు. పదేళ్లుగా ఎలాంటి మరమ్మతులు లేకపోవడంతో అడుగుకో గుంతపడి అధ్వానంగా తయారైంది. ప్రధానంగా సూర్యాపేట – దంతాలపల్లి రహదారిపై నెమ్మికల్ గ్రామం నుంచి ఆత్మకూర్ మండల కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మాణం జరిగిన సమయంలోనే ఈ రోడ్డును నిర్మించాల్సి ఉంది. అయితే అధికారుల తప్పిదాలతో ఈ డబుల్ రోడ్డును నెమ్మికల్ నుంచి గ్రామంలోని భీమునికుంట అలుగువరకే నిర్మించారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయి దాదాపు మూడు, నాలుగేళ్లు కావొస్తున్న మిగిలిన పోయిన రోడ్డు నిర్మాణం ప్రారంభం కాలేదు. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని అధికారులు, పాలకులు చెబుతున్నా.. పనులు మాత్రం ప్రారంభం కావడం లేదు.

మరమ్మతులు లేకపోవడంతో..

రోడ్డు విస్తరణ సమయంలో మిగిలిపోయిన ఈ రోడ్డుకు ఇంతవరకు ఎలాంటి పనులు చేయడం లేదు. రోడ్డు విస్తరణకు నిధులు మంజూరయ్యాయన్న సాకుతో మరమ్మతులు చేయడం లేదు. మరమ్మతులు చేయకపోవడం.. విస్తరణ పనులు మొదలు పెట్టకపోవడంతో రోడ్డు మొత్తం గుంతలమయంగా మారింది. దుబ్బగూడెం దాటిన తర్వాత ఆత్మకూర్ ఎక్స్ రోడ్డుకు సమీపంలో మండల కార్యాలయాలన్నీ ఉంటాయి. తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, రైతువేదిక ఈ ప్రాంతంలోనే ఉండడంతో ఆయా కార్యాలయాలకు వచ్చిపోయే ప్రయాణికులతో రోడ్డు రద్దీగానే ఉంటుంది. నిత్యం మండల స్థాయి అధికారులు ఈ రోడ్డుపైనే ప్రయాణం చేస్తుంటారు. అయినా పరిస్థితి మారకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు ఈ రోడ్డు పరిస్థితి మరింత అధ్వానంగా ఉంటుందని ప్రయాణికులు వాపోతున్నారు. వర్షాలకు తోడు భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో గుంతలు మరింతగా పెరిగిపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విస్తరణ పనులు మొదలు పెట్టాలని, లేకుంటే కనీసం మరమ్మతులైనా చేయాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

వెంటనే మరమ్మతులు చేయాలి



దుబ్బగూడం ఆత్మకూరు ఎక్స్‌రోడ్డు గుంతలమయంగా మారింది. చాలా కాలంగా దీనికి మరమ్మతులు కూడా చేయడం లేదు. అడుగడుగునా గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అధికారులు వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించాలి.

- వేల్పుల వెంకన్న, ఆత్మకూరు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి


బహుమతుల ప్రదానోత్సవంలో పాల్గొన్న మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి సునీత

చివ్వెంల : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి సతీమణి సునీత అన్నారు. బుధవారం మండల పరిధిలోని మున్యానాయక్ తండాలోని జగదీషన్న కప్ క్రీడల్లో భాగంగా కోలాట ప్రదర్శన చేసిన మహిళలకు ఆమె చీరలు పంపిణీ చేసి మాట్లాడారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ ధరావత్ కుమారి బాబునాయక్, జెడ్పీటీసీ భుక్యా సంజీవ్‌నాయక్, సర్పంచ్ భానోతు బీకారి నాయక్, ఎంపీటీసీ ధరావత్ సుశీల సాగర్, భగవాన్‌నాయక్, రమేష్‌నాయక్, సుమన్‌నాయక్, మనోజ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్ : హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే కల్లుగీత కార్మిక సంఘం మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబుగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 5లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని తాళ్లు ఎక్కి ప్రమాదాలు జరిగి చనిపోతున్నారని అన్నారు. గీత కార్మికులకు బైక్‌లు, రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పాడిశెట్టి సైదులు, అబ్బగాని కాశయ్య, బోడ సైదులు, గుండు ఉప్పలయ్య, లింగయ్య, సైదులు, రామచంద్రు, లింగయ్య, వెంకటయ్య, దాసు, రాములు, శ్రీను తదితరులు ఉన్నారు.

సెల్ఫీ విత్ గణేశ్


పసుపుతో తయారు చేసిన గణపతి విగ్రహంతో చిన్నారి ఇరువంటి లాస్య. వట్టిఖమ్మం పహాడ్, చివ్వెంల మండలం

ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి


భానుపురి (సూర్యాపేట) : 36వ వార్డులో గణేషుడికి పూజలు చేస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి (సూర్యాపేట) : ప్రతిఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 36వ వార్డులో గణేష్ ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గణేషుడికి పూజలు చేసి మాట్లాడారు. నవరాత్రుల పాటు గణేషుడి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎండీ.ఫరూక్, గట్టు శ్రీనివాస్, స్వామినాయుడు, కృష్ణ, యాట ఉపేందర్, శ్రీను, సంజయ్‌కుమార్, నిర్వాహకులు మల్లికంటి శ్రీనివాస్‌నాగమణి, నాగయ్య, మురళి, తండు వెంకన్న, సాయి, మహేష్, పృథ్వీ, సిద్ధార్థ, విజయ్, ప్రసాద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్‌లో..

పట్టణంలోని 45వ వార్డు విద్యానగర్‌లోని గండూరి జానకమ్మ వాటర్‌ప్లాంట్ సమీపంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుడి విగ్రహం వద్ద స్థానిక కౌన్సిలర్ గండూరి పావని, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సయ్యద్‌సలీం, రాచకొండ శ్రీనివాస్, కలకోట లక్ష్మయ్య, గుండా శ్రీధర్, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని గుడిబజార్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, అన్నదాత సాయిని యాగానందం–జ్యోతి దంపతులు, కడారి నరేష్, ఉపసర్పంచ్ పి.ప్రభాకర్, గోపాల్, వెంకన్న, నాగరాజు, యల్లయ్య, మల్లేష్, శ్రీను, వెంకన్న, శ్రీనివాస్, యాదగిరి, సాయి, సందీప్, నరేష్, సైదులు, సుదర్శన్ పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయా విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ధరావతు కుమారి బాబునాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గణేష్ నవరాత్రి వేడుకలు బుధవారం కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గణేష్ విగ్రహానికి పూజలు నిర్వహించి ఆటపాటలతో కోలాటాలు నిర్వహించారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో బుధవారం వినాయక మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని బుధవారం మూడో రోజు భక్తులు పూజలు నిర్వహించారు.


భానుపురి (సూర్యాపేట) : 45వ వార్డులో అన్నదానం చేస్తున్న గండూరి పావని, కృపాకర్


అర్వపల్లిలోని గణేష్ విగ్రహం వద్ద అన్నదానం చేస్తున్న జెడ్పీటీసీ వీరప్రసాద్

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి


సూర్యాపేటలో దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న దుర్గం ప్రభాకర్


చివ్వెంల : తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భానుపురి (సూర్యాపేట) : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు వెంటనే చట్టబద్ధత కల్పించాలని పాస్టర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. మంద కృష్ణమాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ చేపడుతున్న ఉద్యమం న్యాయమైనదని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టల మల్లేష్, ములకలపల్లి రవి, మారేపల్లి సావిత్ర, బొజ్జ వెంకన్న, తాటిపాముల నవీన్, చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎర్ర వీరస్వామి, దైవ వెంకన్న, బొజ్జ సైదులు, దాసరి వెంకన్న, అర్జున్, సుమన్, శ్రావణ్‌కుమార్, మహేష్, శ్రీరాములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

చివ్వెంల : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష బుధవారం కొనసాగింది. కార్యక్రమంలో నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ, చెరుకుపల్లి సతీష్, పృథ్వీరాజ్, సిరపంగి సైదులు, నాగేష్, జానయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మిరియాల చిన్ని, ములకలపల్లి మధు, కోట లింగయ్యమాదిగ, సంపత్, ప్రేమ్‌కుమార్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్, ఎమ్మెస్పీ సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు చెడుపాక గంగరాజు, పోలెపాక అంజయ్య, ఇటికాల చిరంజీవి, మాతంగి నవీన్, పంది సురేందర్, ఉమేష్, సాయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాల్వాయి బాలయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ బర్పటి నాగరాజు, బర్పటి సాగర్, దామెర్ల యోగేష్, ధర్మారపు రామచంద్రయ్య, బర్పటి పవన్, లక్ష్మణ్, గంగాధరి వంశీ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకుడు కందుకూరి శ్రీను దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడారు.

కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ పి.ప్రశాంత్, నాయకులు కె.శ్రీనివాస్, కె.చంద్రయ్య, కె.సోమేష్, పి.చందు, కె.శ్రీను, కె.అనిల్‌కుమార్, కె.యాదగిరి, బోడ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాల్వాయి పరుశరాములు మాట్లాడుతూ.. బీజేపీ ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిప్పలపెల్లి రాంబాబు, మరికంటి అశోక్, నకిరేకంటి ఉపేందర్, చంద్రు, నందకిషోర్, మధు, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ కొండగడ్పుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాయ మాటలతో కాలయాపన చేసుకుంటూ కేంద్ర ప్రభుత్వం పబ్బం గడుపుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు భానుప్రకాశ్, మహేష్, మనోహర్, మనోజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో దీక్ష చేస్తున్న నాయకులు


ఆత్మకూర్‌లో దీక్షలో కూర్చున్న నాయకులు


తిరుమలగిరి (తుంగతుర్తి)లో ..

సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఏ రజాక్

మద్దిరాల : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించిన బూత్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి గ్రామంలో బూత్ స్థాయి సమావేశాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు గుడ్ల వెంకన్న, కన్న వీరన్నగౌడ్, వద్దాణం మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


నాగారంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నాగారం : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్‌ఐ జి.ముత్తయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ లాటరీలు, బహుమతులు గెలిచారని వచ్చే ఫోన్ కాల్‌లను ప్రజలు నమ్మవద్దని సూచించారు. సైబర్ నేరాలతో అనేక మంది మోసపోయి తమ డబ్బులు పోగొట్టుకుంటున్నారని, ప్రజలు తమ వ్యక్తిగత సమాచారమైన బ్యాంక్ వివరాలు, ఏటీఎం నంబర్లు, ఓటీపీ తదితర వాటిని బహిర్గతం చేయవద్దని అన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, కానిస్టేబుల్స్ అప్సర్, నాగరాజు, లింగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణదారులపై చర్య తీసుకోవాలని వినతి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

మద్దిరాల : అక్రమంగా భూములను కాజేసిన ఓవ్యక్తిపై చర్య తీసుకోవాలని బుధవారం మండల తహసీల్దార్ అమీన్‌సింగ్‌కు పలువురు రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో పలువురి భూమిని రెవెన్యూను, కోర్టును మోసం చేసి తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని అతడిపై చర్యలు తీసుకొని వాస్తవ రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో న్యాయవాది నవ్వుల మల్లారెడ్డి, ఎలిపెద్ది మల్లారెడ్డి, కసన బోయిన లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి


అర్వపల్లి : కోడూరులో స్వచ్ఛతపై ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

అర్వపల్లి : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సర్పంచ్ గుయ్యని బాబు కోరారు. బుధవారం మండలంలోని కోడూరులో స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో యూపీఎస్ హెచ్‌ఎం రాచకొండ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి జ్యోతిరెడ్డి, ఉపాధ్యాయులు సాయిలు, రాము, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సర్పంచ్ మామిడి వెంకన్న అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల సందర్భంగా స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణలో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతపై విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మధుసూదన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన తెలంగాణ ప్రభుత్వం



మాట్లాడుతున్న ఆవుల నాగరాజు

సూర్యాపేటటౌన్ : తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి నిరుద్యోగులకు పూర్తిగా మోసం చేసిందని, డీఎస్సీ ద్వారా 50వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలను రక్షించాలని పీడీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువతరం మా ఉద్యోగాలు మాకే కావాలంటూ సుదీర్ఘకాలం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో వారి ఆశలు అడియాసలు అయ్యాయన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ కోసం 5లక్షల మందికిపైగా అభ్యర్థులు ఎదురుచూస్తుంటే కంటితుడుపు చర్యగా 5వేల పోస్టులు మాత్రమే ప్రకటించి చేతులు దులుపుకున్నారని అన్నారు. సమావేశంలో సంఘం నాయకులు మరికంటి హరీష్, పృథ్వీరాజ్, వెంకట్, గుణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి

మునగాల: ప్రస్తుత సీజన్‌లో సాగర్ ఎడమ కాలువకు సాగునీటిని విడుదల చేయాలని మునగాల మండలంలోని ఆయకట్టు గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ మండల నాయకులు, రైతులు స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు బుధవారం క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు గ్రామాల్లో 70శాతం మంది రైతులు బోర్లు, బావుల కింద వరి సాగు చేయడం జరిగిందని, ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు అనుకూలించకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి వరిపైరు ఎండిపోతోందని తెలిపారు. పంటను కాపాడేందుకు సాగర్ ఎడమకాలువకు వారం రోజుల పాటు నీటిని విడుదల చేసేలా ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల రైతు విభాగం అధ్యక్షుడు నర్రా ఇంద్రశేఖర్‌రెడ్డి, మండల నాయకులు ఉప్పుల యుగంధర్‌రెడ్డి, ఉప్పుల ఇంద్రారెడ్డి, నర్రా సత్యనారాయణరెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

కోదాడ: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి ఫెడరేషన్ నాయకులు ఆరోపించారు. ఖమ్మంలో ఈ నెల 22, 23వ తేదీల్లో జరగనున్న సంఘం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను బుధవారం కోదాడలోని ఎంఎస్ కళాశాలలో ఆవిష్కరించారు. సభకు విద్యార్థులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.